పోషక మాసం కార్యక్రమంలో సీడీపీవో కవిత


చిన్నారికి పోషక ఆహారాన్ని అందిస్తున్న కవిత

మైలార్‌దేవ్‌పల్లి: తల్లిపాలు శ్రేష్ఠమైనవని పోషక విలువలు అధికంగా ఉంటాయని సీడీపీవో కవిత తెలిపారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ వారు డివిజన్‌లోని పద్మశాలిపురం 5 అంగన్ వాడి సెంటర్ల ఆధ్వర్యంలో రామక్రిష్ణ మఠం కమిటీ హాల్‌లో గర్భిణి స్త్రీలకు పోషక మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు, తల్లులు, వికలాంగ బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. సీజనల్‌గా సంక్రమించే వ్యాధుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చిన్నారులకు హ్యాండ్ వాష్ ఎలా చేసుకోవాలో నేర్పించాలని, కిశోర బాలికలకు, వితంతువులకు ఆహర విషయంలో తగిన మోతాదులో మంచి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

దారిలో వరదనీరు ప్రజల ఇబ్బందులు


ఇళ్లకు వెళ్లే మార్గంలో కాలువలో నిలిచిన వరదనీరు

శంషాబాద్ రూరల్: ఇళ్లలోకి వెళ్లేందుకు వరదనీరు అడ్డంగా ఉందని గ్రామస్తులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పిల్లోనిగూడ పంచాయతీ అనుబంధ గ్రామం అచ్చంపేటలో రోడ్డుకు ఓ వైపున ఉన్న ఇళ్లకు చేరుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని బాధితులు పేర్కొంటున్నారు. ఇళ్లకు వెళ్లే చోట ఫిరంగి కాలువ ఉండడంతో అందులో వరదనీరు చేరి రాకపోకలు నిలిచిపోతున్నాయని తెలిపారు. కాలువపై నుంచి దాటేందుకు పైపులు ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 4,5 రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలువలో నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

సీడ్ బాల్స్‌తో మొక్కల పెంపకం


సీడ్ బాల్స్ తయారీని పరిశీలిస్తున్న వాసవి క్లబ్ కపుల్స్ నాయకులు

మణికొండ: మొక్కలు, అడవులను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు సీడ్ బాల్స్ ఎంతో ఉపయోగపడతాయని మణికొండ వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షుడు వంశీకృష్ణ అన్నారు. తమ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 28న పెద్ద ఎత్తున సీడ్ బాల్స్ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా బుధవారం మణికొండలోని ఎస్‌వైవీఆర్ ఎక్సీడ్ స్కూల్ విద్యార్థులతో కలిసి అనేక రకాల విత్తనాలతో సీడ్ బాల్స్‌ను తయారు చేశామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి యశ్వంత్, కోశాధికారి శిరీష, జోన్ చైర్మన్, రీజియన్ చైర్మన్ నవీన్‌కుమార్, రీజియన్ కార్యదర్శి రామ్ సురేష్, జిల్లా ఇంచార్జి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో వీధి కుక్కల పట్టివేత

శంషాబాద్: పట్టణంలోని 4వ వార్డులో మున్సిపాలిటీ అధికారులు బుధవారం వీధి కుక్కలను పట్టుకున్నారు. 4వ వార్డులోని వివిధ బస్తీల్లో వీధి కుక్కల కారణంగా తలెత్తుతున్న ఇబ్బందులను కౌన్సిలర్ జహంగీర్‌ఖాన్ మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకురావడంతో వాటిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం రంగంలోకి దిగి మొత్తం 20 కుక్కలను పట్టుకొని తీసుకెళ్లారు.

నేడు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

రాజేంద్రనగర్: పెద్ద తాళ్లకుంట ప్రాంతంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 8 గంటలకు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరవుతారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

నూతన పైపులైన్ వేయాలని వినతిపత్రం అందజేత

రాజేంద్రనగర్: శివరాంపల్లి శివాజీనగర్ కాలనీలో పురాతన కాలం నాటి పైపులైన్ స్థానంలో నూతన పైపులైన్లు వేసి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జలమండలి జనరల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాజీనగర్ కాలనీలో గత 30 ఏళ్ల క్రితం వేసిన పైపులైన్లు శిథిలావస్థకు చేరుకోవడంతో లీకేజీలు ఏర్పడి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోందన్నారు. ఈ పురాతన పైపులైను స్థానంలో నూతన పైపులైన్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడీల పద్మావతి, బీజేపీ నాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ డ్రైవర్‌తో దాడి

ఒకరికి తీవ్ర గాయాలు

రాజేంద్రనగర్: గొడవ పడుతున్న వారిని సముదాయించేందుకు వెళ్లిన వ్యక్తిపై స్కూల్ డ్రైవర్‌తో దాడి చేసిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పీడీపీ చౌరస్తా ప్రాంతంలో బాబా అనే వ్యక్తి రాయల్ జ్యూస్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. బుధవారం రాత్రి 9 గంటల సమయంలో అక్బర్ జ్యూస్ సెంటర్ వద్ద వచ్చి మరో వ్యక్తితో గొడవ పడుతున్నాడు. బాబా వారిని సముదాయించేందుకు వెళ్లగా అక్బర్ బాబాపై స్కూల్ డ్రైవర్ తో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాబాను ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రహదారి విస్తరణ పనులకు మోక్షం

- శంషాబాద్–షాబాద్ మార్గంలో మొదలు కానున్న పనులు
- ట్రాఫిక్ కష్టాలకు చెక్
- ఔటర్ రింగు రోడ్డు నుంచి ఒయాసిస్ స్కూలు వరకు రహదారి
- 4 వరసల దారి విస్తరణకు చర్యలు
- ఆర్అండ్‌బీ నుంచి రూ. 18 కోట్లు మంజూరు


4 వరసలుగా విస్తరించనున్న శంషాబాద్–షాబాద్ మార్గం

శంషాబాద్ రూరల్: ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రహదారి విస్తరణ పనులకు మోక్షం కలిగింది. పనుల కోసం టెండర్ల ప్రక్రియ పూర్తవగా త్వరలోనే విస్తరణకు చర్యలు చేపట్టనున్నారు. శంషాబాద్–షాబాద్ మార్గంలో రహదారిని 4 వరసలుగా ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటి వరకు 2 వరసలుగా ఉన్న ఈ రహదారిలో వాహనాల రద్దీ పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సుమారు 15 ఏళ్ల కిందట ఈ మార్గాన్ని 2 వరసలుగా విస్తరించగా.. ఇప్పుడు 4 వరసలుగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

3 కి.మీటర్లు.. రూ.18 కోట్లు

శంషాబాద్ పట్టణంలోని బస్టాప్ నుంచి షాద్‌నగర్–చేవెళ్ల రహదారిని అనుసంధానం చేసే షాబాద్ రోడ్డు ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో ఉంది. ఈ రోడ్డును ప్రస్తుతం 3 కి.మీటర్ల దూరం వరకు 4 వరసలుగా విస్తరించనున్నారు. రాళ్లగూడ సమీపంలో ఉన్న ఔటర్ రింగు రోడ్డు అండర్‌పాసు నుంచి నర్కూడ శివారులోని ఒయాసిస్ వరకు రోడ్డు పనులు చేపట్టనున్నారు. ఇందు కోసం ఆర్‌అండ్‌బీ నుంచి రూ.18 కోట్లు మంజూరు అయ్యాయి. ఒయాసిస్ నుంచి షాబాద్ వరకు కూడా రోడ్డు విస్తరణ చేపట్టాల్సి ఉండగా.. ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఇందుకు కావాల్సిన అనుమతులు, నిధులు మంజూరు అయితేగాని పనులు మొదలు పెట్టలేరు. ఇదిలా ఉండగా పట్టణంలోని ఔటర్ మార్గం నుంచి పనులు ప్రారంభం కానున్నాయి.


రహదారి పక్కన ఉన్న చెట్లకు అంకెలు వేస్తున్న సిబ్బంది

చెట్లు, స్తంభాలను తొలగిస్తేనే..

రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు, కరెంటు స్తంభాలను తొలగించిన తర్వాతనే విస్తరణ పనులు వేగం కానున్నాయి. ప్రస్తుతానికి రహదారి వెంట ఉన్న చెట్ల లెక్కలను తేల్చే పనిలో అటవీశాఖ సిబ్బంది నిమగ్నమయ్యారు. 3 కి.మీటర్ల దూరం వరకు ఉన్న చెట్లను లెక్కిస్తున్నారు. ఇందుకోసం చెట్లపై నెంబర్లను రాస్తున్నారు. మరో వైపు కరెంటు స్తంభాలను కూడా తొలగించడానికి విద్యుత్ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ నుంచి తొలగించిన చెట్లను వేరే చోటకు తరలించి నాటేందుకు కూడా అటవీశాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

పెరిగిన వాహనాల రద్దీ..

శంషాబాద్–షాబాద్ మార్గంలో గత 5 ఏళ్ల నుంచి వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. షాబాద్ మండలంలోని హైతాబాద్‌లో ఏర్పాటు చేసిన పారిశ్రామికవాడతో ఇక్కడ భారీ కంపెనీలు, పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయి. దీంతో పాటు పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో ద్విచక్ర వాహనాలతో పాటు కార్ల సంఖ్య పెరిగింది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులతో రద్దీ ఏర్పడుతోంది.

పూర్తి స్థాయిలో విస్తరిస్తేనే..

షాబాద్ రహదారిని పూర్తి స్థాయిలో విస్తరిస్తేనే వాహనదారులకు సౌకర్యంగా ఉంటుంది. ప్రస్తుతం 3 కి.మీటర్ల దూరం వరకు పనుల కోసం నిధులు మంజూరు అయ్యాయి. మిగతా పనుల కోసం నిధులు త్వరగా మంజూరు అయితే పనులు ప్రారంభమవుతాయి. మరో వైపు నర్కూడ నుంచి రామంజాపూర్ వరకు మండల పరిధిలో ఉన్న రహదారి ప్రమాదకరంగా మారింది. నర్కూడలో రోడ్డు మధ్యలో గుంతలు, కాచారం శివారులో మూల మలుపు వద్ద భారీ గోతులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. కవేలిగూడ చౌరస్తాలో సైతం భారీగా గుంతలు ఏర్పడడంతో నానా అవస్థలు పడాల్సి వస్తోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

అత్తాపూర్: పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 108వ జయంతిని బీజేపీ అధ్యక్షులు సాబాద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడం మల్లారెడ్డి హాజరై నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కో–కన్వీనర్ కొమురయ్య, బీజేపీ రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, నాయకులు అశోక్, మల్లారెడ్డి, శ్రీనివాస్, ముత్యంరెడ్డి తదితరులున్నారు.

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 108వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మక్తల్ అసెంబ్లీ ఇన్‌చార్జి బొక్కా బాల్‌రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి క్రాంతి, బండారి బాలకృష్ణ, కిరణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


నివాళులర్పిస్తున్న నాయకులు

పాఠశాలల్లో 'స్వచ్ఛతా హీ సేవా'

బండ్లగూడ: పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకొని ప్రజలతో పాటు విద్యార్థులు పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. 'స్వచ్ఛతా హీ సేవా' 2024 కార్యక్రమంలో భాగంగా స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత అనే థీమ్‌తో బుధవారం ఉదయం హైదర్షాకోట్‌లోని ఎస్ఎంపీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్యార్థులకు తడి, పొడి చెత్త వేరు చేయటంపై అవగాహన కల్పించారు. చెత్తను మూడు డబ్బాలలో వేరు చేయాలని, తడి చెత్తను ఆకుపచ్చ రంగు, పొడి చెత్తను నీలం రంగు, హానికర చెత్తను ఎరుపు రంగు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటో కార్మికులకు అందించాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కరస్పాండెంట్ చంద్రకళ, అడ్మిన్ డైరెక్టర్ శ్వేతారెడ్డి, భవ్యారెడ్డి, సీఈవో దివ్యారెడ్డి, ప్రిన్సిపల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎంపీ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర


హైదర్షాకోట్ ఎస్ఎంపీ స్కూల్‌లో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో విద్యార్థులు

పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలి



శంషాబాద్ రూరల్: ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సూచించారు. మండలంలోని అమ్మపల్లి ఆవరణలో బుధవారం 'స్వచ్ఛతాహీ సేవా' కార్యక్రమం ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలు, వీధులను శుభ్రంగా పెట్టాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ శశాంక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సురేష్‌మోహన్, సీఈఓ క్రిష్టారెడ్డి, డీఆర్‌డీఓ శ్రీలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తల్లీ, కూతురు అదృశ్యం


అదృశ్యమైన తల్లీ, కూతురు

శంషాబాద్ రూరల్: కూతురితో పాటు తల్లీ అదృశ్యమైన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. బుర్జుగడ్డతండాకు చెందిన భాగ్యశ్రీ (24), కూతురు శ్రీనిధి(3) ఈ నెల 20న ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో అన్ని చోట్ల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భర్త రవి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 2 నెలల క్రితం ఇదే తరహాలో అదృశ్యమైన కేసులో ఈ తల్లీ, కూతురును పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధికి పెద్దపీట : ప్రకాష్‌గౌడ్


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్


బకెట్ మౌంటెడ్ క్రేన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్ తదితరులు

మణికొండ: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రాజకీయాలు, పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులమంతా కలసికట్టుగా ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధికి పెద్దపీట వేసి పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మణికొండ మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్ నరేందర్ ముదిరాజ్‌తో కలిసి 7వ వార్డు వైఎస్సార్ కాలనీలో రూ. 12 లక్షలతో ఓపెన్‌జిమ్, 17వ వార్డు గోల్డెన్ టెంపుల్ నుంచి నీటి ఫిల్లింగ్ కేంద్రం వరకు రూ. 50 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం, 16వ వార్డు ఎంప్లాయిస్ కాలనీలో రూ. 34 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీహాల్ మొదటి అంతస్తు ప్రారంభోత్సవం, రూ. 42 లక్షలతో కొనుగోలు చేసిన బకెట్ మౌంటెడ్ క్రేన్ ప్రారంభోత్సవం, 15వ వార్డు హనుమాన్‌నగర్ కాలనీ నుంచి లక్ష్మీప్రియ కాలనీ ప్రవేశం వరకు రూ.48లక్షలతో సీసీ రోడ్డు, ప్యాచ్ వర్క్ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం వట్టినాగులపల్లిలోని చెత్త డంపింగ్ యార్డు వద్ద రూ. కోటి నిధులతో కంపోస్టు షెడ్డు, సీసీ రోడ్డు, సుందరీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో పెరుతున్న జనాభాకు అనుగుణంగా సమస్యలు పెరుగుతున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు గుర్తించి అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి మణికొండలో వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, డీఈ దివ్యజ్యోతి, మేనేజర్ శ్రీధర్, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, కౌన్సిలర్లు పద్మారావు, శైలజ, కోఆప్షన్ సభ్యులు సిద్దప్ప, లక్ష్మీరాములు, నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవి రేసులో సంజయ్ యాదవ్

- 50 ఏళ్లుగా కాంగ్రెస్‌తో ప్రయాణం చేస్తున్న కుటుంబం
- వేర్వేరు సమయాల్లో కుటుంబమంతా ప్రజాప్రతినిధులే


సీఎం రేవంత్‌రెడ్డితో కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షుడు సంజయ్‌యాదవ్

శంషాబాద్: కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ సంజయ్‌యాదవ్ ప్రభుత్వ శాఖల్లోని కీలక నామినేటెడ్ పదవి రేసులో కొనసాగుతున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీతో కుటుంబానికి ఉన్న అనుబంధంతో పాటు సీఎంతో ఉన్న సాన్నిహిత్యంతోడై పదవి వరించేందుకు మార్గం సుగమంగా ఉందనే ప్రచారం జరుగుతోంది.

పార్టీతో దీర్ఘకాలిక అనుబంధం

కౌన్సిలర్ సంజయ్‌యాదవ్ తండ్రి పిల్లనగ్రోవిల సత్యనారాయణ యాదవ్ 1970లోనే హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఆతర్వాత అప్పటి ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, ఆ తర్వాత పీసీసీ కార్యదర్శిగా పార్టీకి సేవలందిస్తూనే 1988 నుంచి 95 వరకు శంషాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా, 2001–06 మధ్యన జెడ్పీటీసీ సభ్యునిగా కొనసాగారు. సంజయ్ తల్లి లక్ష్మీబాయి కూడా 2001–06 వరకు సర్పంచ్‌గా పనిచేశారు. సోదరుడు శ్రీధర్‌యాదవ్ కూడా 2014–19 వరకు పంచాయతీ వార్డు సభ్యుడిగా పనిచేశారు. ప్రస్తుతం 2020 నుంచి సంజయ్ యాదవ్ కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. అంతకుముందు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ప్రస్తుతం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ సేవలో చిరకాలంగా క్రమశిక్షణతో ఉంటున్న కారణంగా పార్టీ ప్రాధాన్యత కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం


సమస్యలను డీ.జీ.ఎం ఖాజా జోహార్ అలీకి వివరిస్తున్న కాలనీ వాసులు

అత్తాపూర్: ప్రజల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని డీ.జీ.ఎం ఖాజా జోహార్ అలీ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ గ్రామంలోని రెడ్డి బస్తీ పోచమ్మ ఆలయం వద్ద కొన్నేళ్లుగా డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని అత్తాపూర్ డివిజన్ యువమోర్చా నాయకులు మిద్దెల ఉపేందర్‌రెడ్డి స్థానిక బస్తీ వాసులతో కలిసి హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్ అధికారి డీ.జీ.ఎం ఖాజా జోహార్ అలీని కలిసి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయన సానుకూలంగా స్పందించారు. సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు వినాయక్, చెన్నయ్య, స్థానికులు మల్లారెడ్డి, కాంతారెడ్డి తదితరులున్నారు.

అధ్వానంగా కొత్వాల్‌గూడ రహదారి

- అడుగడుగునా గోతులమయం
- పెరుగుతున్న ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు


కొత్వాల్‌గూడ రహదారి దుస్థితి

శంషాబాద్: పట్టణంలోని కొత్వాల్‌గూడ రహదారి అధ్వానంగా మారింది. అస్తవ్యస్తంగా ఉన్న ఈ రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు మరింత దారుణంగా మారింది. శంషాబాద్ పట్టణానికి రాకపోకలు సాగించే ఏకైక మార్గమైన ఈ రహదారి దుస్థితితో ప్రయాణం చేసే వాహనదారులు జంకుతున్నారు. రహదారి గోతులమయం కావడంతో గత నెలరోజులుగా అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఎయిర్‌పోర్టు కాలనీ వరకు బాగున్న రహదారి అటవీ పార్కు నుంచి కొత్వాల్‌గూడ వరకు సుమారు కిలో మీటరు పైన అనేక చోట్ల గుంతలు ఏర్పడ్డాయి.

పట్టించుకోని అధికారులు..

రోడ్డంతా గుంతలమయంగా మారినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో



పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి రాకపోకలు సాగించే రహదారిని అధికారులు పరిశీలించి వెంటనే చర్యలు చేపట్టాలని, రహదారి విస్తరణ కూడా చేయాలని కొత్వాల్‌గూడ వాసులు డిమాండ్ చేస్తున్నారు. అంతే కాకుండా రోడ్డు ఇరువైపుల లైట్లు కూడా ఏర్పాటు చేయాలంటున్నారు.

ప్రమాదకరంగా ఉంది..

కొత్వాల్‌గూడ నుంచి శంషాబాద్ పట్టణం వెళ్లాలంటే భయపడాల్సిన విధంగా రోడ్డు మారింది. రహదారిలో గోతులను చూసుకోకుండా ప్రయాణం చేసిన వాహనదారులు ఇప్పటికే ప్రమాదాల భారిన పడ్డారు. అధికారులు వెంటనే స్పందించి రహదారిని బాగు చేయించాలి. –శ్రీకాంత్‌రెడ్డి– కొత్వాల్‌గూడ

బాధితుడికి అండగా నిలిచిన తోకల మురళి



శంషాబాద్: తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనందిస్తూ ఇప్పటికే పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న తోకల మురళి స్థానికంగా ఉండే ఓ యువకుడి శస్త్రచికిత్సకు అండగా నిలచి ఆదుకున్నాడు. పోచమ్మబస్తీకి చెందిన నాగరాజు అనే యువకుడు కొరియర్ బాయ్‌గా పనిచేస్తూ ఇటీవల ప్రమాదానికి గురయ్యాడు. చేతి ఎముకలు విరిగిపోవడంతో శస్త్రచికిత్స అవసరం ఉంది. అది తెలుసుకున్న మురళి పట్టణంలోని లిమ్స్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ రామరాజుతో మాట్లాడి ఆర్థికంగా చేయూతనందించి ఆపరేషన్ చేయించాడు. చికిత్స అనంతరం కోలుకున్న యువకుడిని బుధవారం కలవడంతో అతడు కృతజ్ఞతలు తెలిపాడు.

అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి మృతి

రాజేంద్రనగర్: అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి పత్తికుంట చెరువులో శవమై తేలిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమాన్‌నగర్ ప్రాంతానికి చెందిన నాగరాజు (40), లక్ష్మీ దంపతులు. సోమవారం ఉదయం నాగరాజు తన కూతురి వివాహం సందర్భంగా పెళ్లి పత్రికలను ఇచ్చేందుకు వెళ్తున్నానని భార్యకు చెప్పి బయటికి వెళ్లాడు. రాత్రి అయినప్పటికీ తిరిగి ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేయగా స్విచాఫ్ వచ్చింది. అనంతపురానికి చెందిన వీరు బతుకు తెరువు కోసం వలస వచ్చి ఇక్కడే ఉంటున్నారు. గ్రామానికి వెళ్లి ఉండవచ్చునని కుటుంబ సభ్యులు భావించారు. బుధవారం ఉదయం పత్తికుంటలో శవం తేలియాడుతుందని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహన్ని గుర్తించిన స్థానికులు ఈ విషయాన్ని భార్య లక్ష్మీకి తెలపడంతో సంఘటన స్థలానికి చేరుకొని భర్తను గుర్తించింది. అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహన్ని మార్చురీకి తరలించారు. అనుమానాస్పదస్థితిలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

WANTED TEACHERS
Wanted Teachers for a Reputed Corporate School to Teach
Pre-Primary, Primary & High School
for all Subjects.
Venue: KAKATIYA TECHNO SCHOOL
Madhuban Colony, Kattedan
Contact No:
9959817976

Public Notice
IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR
G.W.O.P.NO. 56 OF 2024

Between:
Smt. Kalpana Nathani W/o Rambabu Mandava, Aged 45 years, Occupation: Housewife, R/o Flat No. B0502, Jayabheri The Peak, Narsingi Village, Puppalaguda, K.V. Rangareddy, Telangana-500075. ...Petitioner
VS
All Concerned ...Respondents

WHEREAS the above Petition has filed by the Petitioner/Guardian, U/s. 8 R/w 29 of Guardianship and Wards Act, 1956 seeking permission of the above mentioned Hon'ble Court to appoint the petitioner as legal guardian and sell minor's property of Petitioner's Daughter by name Srihita Mandava aged about 16 years, Occ: Student. To sell the minor's share and the Hon'ble Court as pleased to order for notice to all general public by way of paper publication. Any concerned person or persons claiming below schedule property of above named minor may be present before the above mentioned Hon'ble court on 01.10.2024 at 10.30 A.M. along with related documents or else this Hon'ble Court may take appropriate steps for further proceeding as per law.

SCHEDULE OF THE PROPERTY

Residential Villa type D, on plot no 18, in survey no's 135 & 136, situated at "Prestige Royal Woods", Kismatpur village, Rajendra nagar Mandal, Ranga Reddy District, Telangana. Total extent of 285.47 Sq mtrs or 341.47 Sq yards and plinth area of 4036 Sqfts. Bounded by: North : Villa on plot no. 19, South : Villa on plot no. 17, East : Villa on plot no. 31, West : 9 mtrs wide road

Sd/- Naga Deepika Peri, Advocate,
H.No. 402,Road no 14, Alakapuri Colony,Hyderabad. Ph: 8978755330
Dt: 25.09.2024

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9553955684
9010221230